# చైతన్య గళం

తెలుగు దిన పత్రిక

Pallavi Bhonagiri
Insurance Advisor
95330 82971
70137 85232
pallavibhongiri@gmail.com
Karmanghat, Hyderabad
Multi-Line Agent
Motor - Life - Health
We Find Your Best Rate

సంచిక :143 సంపుటి : 1 హైదరాబాద్ , రంగారెడ్డి , నాగర్ కర్నూల్ , మహబూబ్‌నగర్ గురువారం 27 -6 -2024 వెల : .రూ. 5.00

# రాహుల్ గాంధీపై గురుతర బాధ్యత



- విపక్షనేతగా సమర్థత చాటుకోవాలి
- ప్రజల సమస్యలపై చర్చకు పట్టుబట్టాలి
- ప్రభుత్వం అప్రమత్తంగా ఉండేలా కన్నేయాలి



**న్యూఢిల్లీ,జూన్ 26 (చైతన్య గళం):**
చాలాకాలం తరవాత పార్లమెంటులో అధికార, విపక్షం గట్టిగా ఉన్నాయి. దాదాపుగా ఇరు పక్షాల బలాబలాలు ఇంచుమించు సమానంగా ఉన్నాయనే చెప్పాలి. ఈ క్రమంలో విపక్షాలు బలంగా ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది. లోక్‌సభలో చర్చలకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడమే గాకుండా, బాధ్యతాయుంగా సమాధానం ఇవ్వగలగాలి. ఈ క్రమంలో లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నియమితులయ్యారు. -మిగతా 2 లో




## లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నిక

- మూజువాణి ఓటుతో రెండోసారి బాధ్యతలు
- అభినందించిన ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్

**న్యూఢిల్లీ,జూన్ 26 (చైతన్య గళం):**
లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఓంబిర్లా గెలుపొందారు. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై ఓం బిర్లా గెలుపొందారు. మూజువాణీ ఓటుతో ఓంబిర్లా విజయం సాధించినట్లు ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రకటించారు. ఉదయం సభ ప్రారంభం కాగానే ఎన్డీయే కూటమి తరపున లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా పేరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదిస్తూ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని -మిగతా 2 లో



## కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన సిబిఐ

-ఢిల్లీ లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం

న్యూఢిల్లీ,
ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వ్యవహారంలో మనీల్యాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి , ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజీవ్రాల్ ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా,ఇదే కేసులో ే -మిగతా 2 లో

## కేంద్రమంత్రి గడ్కరీతో సిఎం రేవంత్ భేటీ

- మంత్రులతో కలిసి పలు అంశాలప చర్చ
- రోడ్ ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్
- ఆర్‌ఆర్‌ఆర్ సహా అనేక ప్రాజెక్టులను క్లీయర్ చేయాలని వినతి



**న్యూఢిల్లీ,జూన్ 26 (చైతన్య గళం):**
రీజనల్ రింగ్ రోడ్డు సహా తెలంగాణలో రోడ్డు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని సెం రేవంత్ రెడ్డి కేందరమంత్రి నితన్ గడ్కరిని కోరారు. అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరగా క్లీయర్ చేయాలని కోరారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బుధవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన అంశాలను మీడియాకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ క్రమంలో ఆర్‌ఆర్‌ఆర్ పై తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. తెలంగాణకు కావాల్సిన రోడ్ల నెట్‌వర్క్‌కు కావాల్సిన అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో రోడ్డు నెట్‌వర్క్ విస్తరణ పైన సుదీర్ఘంగా నితిన్ గడ్కరీతో -మిగతా 2 లో



## జిహెచ్‌ఎంసిలో కంటోన్మెంట్ విలీనం

- కేంద్రానికి తెలియచేసిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్‌ఎంసీ)లో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని -మిగతా 2 లో



## గురుకులాల్లో భర్తీలు చేపట్టండి

- గాంధీభవన్ ముట్టడించిన అభ్యర్థులు
- మద్దతు ప్రకటించిన ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,
గురుకులాల్లో ఉద్యోగాల భర్తీ డిసెండింగ్ ఆర్డర్‌లో చేపట్టాలని గురుకుల అభ్యర్థులు బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి నివాసంతో పాటు పెద్దమ్మ గుడి వద్ద భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేసారు. అక్కడ్నుంచి నాంపల్లిలోని గాంధీ భవన్‌కు చేరుకున్నారు. డిసెండింగ్ ఆర్డర్‌లో ఉద్యోగాల భర్తీ చేపట్టి, తమకు న్యాయం చేయాలని -మిగతా 2 లో



## మోడీతో టిడిపి ఎంపిల భేటీ

న్యూఢిల్లీ,
ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బుధవారం దిల్లీలో తెదేపా ఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోదీ వారిని అప్యాయంగా పలకరించి మాట్లాడారు. రాబోయే అయిదేళ్లు రాష్ట్రంలో, కేంద్రంలో -మిగతా 2 లో

## తెలంగాణకు నిధులు రాబట్టడమే లక్ష్యం

- రాహదారుల ప్రాజెక్టులపై గడ్కరీతో చర్చించా
- రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్ 26 (చైతన్య గళం):**
కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులను సాధించడమే తమ లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. అందుకోసమే వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని వివిధ రహదారుల ప్రాజెక్టుల విషయమై దిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. జాతీయ రహదారులకు సంబంధించి గత అయిదేళ్లలో తెలంగాణకు అతి తక్కువ -మిగతా 2 లో

# యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ పై అవగాహన ర్యాలీలు

**-.ప్రతిజ్ఞ చేయించిన డిఎస్పి శ్రీనివాసులు**
**-అవేర్నెస్ కార్యక్రమంలో కనిపించని ఎక్సైజ్ శాఖ**



**అచ్చంపేట జూన్ 26 (చైతన్య గళం):** అచ్చంపేట ప్రపంచ యాంటీ డ్రగ్స్ దినోత్సవం సందర్భంగా అచ్చంపేట మున్సిపల్ కేంద్రంలో డిఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ గురుకుల పాఠశాల వద్ద విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు పురవీధుల గుండా ర్యాలీలు నిర్వహించారు అనంతరం లింగాల చౌరస్తా అంబేద్కర్ కూడలి వద్ద డిఎస్పి శ్రీనివాసులు యాంటీ డ్రగ్స్ పై ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు ఆర్డీవో మాధవి మాట్లాడుతూ.. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బంగారు లాంటి బాల్యాన్ని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్యాల బానిస ఎవరు అయినా.. వారి జీవితాలు నాశనం అవుతాయని, ప్రభుత్వం డ్రగ్స్ పై కొరడా దురిపిస్తుందని, అలాగే ఇళ్లల్లో మన తల్లిదండ్రులను సైతం అవగాహన కల్పించాలని సూచించారు. కనిపించని ఎక్సైజ్ శాఖ..యాంటీ డ్రగ్స్ ప్రపంచ దినోత్సవం సందర్భంగా ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించే క్రమంలో ఎక్సైజ్ శాఖ యంత్రాంగం ముందువరసలో ఉండాల్సింది పోయి.. కేవలం పోలీస్, రెవిన్యూ యంత్రాంగం మాత్రమే అవగాహన కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. ఎక్సైజ్ శాఖ ఎక్కడ కనిపించకపోవడంతో పలువురు పెదవి విరిచారు.

## పర్యావరణ పరిరక్షకుడు...జంతు ప్రేమికుడు
# కృష్ణ సాగర్ కు స్వాగతం పలికిన బిఆర్ఎస్ నేతలు

**-పాదయాత్ర చేస్తున్న కృష్ణ సాగర్ ను అభినందించిన మాజీ మంత్రి**



**వనపర్తి జూన్ 26 (చైతన్య గళం):** వాతావరణ కాలుష్య నియంత్రణ కొరకు చెట్లు నాటాలి చెట్లు నాటడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో వుంటారని ప్రజలను చైతన్యం చేస్తూ అలంపూర్ నుండి హైదారాబాద్ వరకు పాద యాత్ర చేస్తున్న సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షుడు చీర్ల.కృష్ణ సాగర్ ను భగీరథ చౌరస్తాలో బి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ సాగర్ ఒక్కడిగా బయలుదేరి సమాజములో ఉన్న రుగ్మతలను, మూఢ నమ్మకాలను దూరం చేస్తూ పర్యావరణాన్ని కాపాడాలని,జంతువులను ప్రేమించాలని చేస్తున్న కృషిని కొనియాడారు.మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి కృష్ణ సాగర్ కు శు భాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, తిరుమల్,నాగన్న యాదవ్ కూడా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గోనూర్.యాదగిరి, ముత్తు కృష్ణ,నరేందర్ గురుస్వాములు,బి.జే.పి అధ్యక్షులు బచ్చురాం,కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్ల.జనార్దన్ సాగర్,శేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నార

## విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయండి
# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ



**వనపర్తి జూన్ 26 (చైతన్య గళం):** విద్యా హక్కు చట్టం ను పటిష్టంగా అమలుచేయాలనీ, ఫీజుల నియంత్రణ చట్టం ను తీసుకురావాలని ఏబీవిపి రాష్ట్ర కార్యావర్గ సభ్యులు బాలకృష్ణ డిమాండ్ చేసారు.బుధవారం వనపర్తి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా లో విద్యార్థుల సమస్యలను పరిష్కారంచేయాలనీ కోరుతూ ధర్నా చేపట్టారు.

**-ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఏబీవిపి కన్వీనర్ అర్జున్ మాట్లాడుతూ** రాష్ట్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టం పటిష్టంగా అమలుచేయాలనీ,ప్రైవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం ను పాఠశాల విధ్యార్థుల సమస్యలను పరిష్కారం చట్టం తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేసారు.ప్రైవేట్ స్కూల్ లలో లక్షల రూపాయల ఫీజు దోపిడీ ని అరికట్టాలన్నారు.ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలోని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు.ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కారించకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# పటాన్చెరులో ఘోర రోడ్డు ప్రమాదం



**సంగారెడ్డి జిల్లా జూన్ 26 (చైతన్య గళం):** పటాన్ చేరు ఓఅర్అర్ పై ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది.ముత్తంగి జంక్షన్ వద్ద ఆగి వున్న మిని పెట్రోల్ ట్యాంకర్ను డీసీఎం ఢీ కొటటడంతో డీసీఎం క్యాబిన్లో ఉన్న ఇద్దరు కూలీలు మృతి చెందగా డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.మృతదేహాలు డీసీఎం క్యాబిన్లో ఇరుక్కు పోగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను వెలికి తీశారు. కాగా సంఘటన పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఏసీబీకి పట్టుబడ్డ ఎస్ఐ



**వెల్దండ జూన్ 26 (చైతన్య గళం):** వెల్దండ పోలీస్ స్టేషన్లో ఏసీబీదాడులకు ఎస్ఐ రవికుమార్ పట్టుబడ్డాడు. కల్వకుర్తికి చెందిన ఓ వ్యక్తి వద్ద మందు గుండు సామాగ్రి దొరికిన నేపథ్యంలో రూ.50వేలు ఇస్తే కేసునమోదు చేయనని ఎస్ఐ చెప్పారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించి మధ్యవర్తి కల్వకుర్తికి చెందిన డ్రైవర్ విక్రమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో దాడులు చేయగా పట్టుబడ్డాడు.

# బౌరంపేట్లోఅభివృద్ధి పనులు ప్రారంభం




**కుత్బుల్లాపూర్ జూన్ 26 (చైతన్య గళం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ 19వ వార్డులోని టేక్ మహీంద్రా రోడ్డులో రూ.28 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు మరియు రూ.26 లక్షల వ్యయంతో బి.టీ. రోడ్డు నిర్మాణ పనులను వైస్ చైర్మన్ పద్మా రావు మరియు స్థానిక కౌన్సిలర్ వనితా బుచ్చిరెడ్డి గారితో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని నాణ్యతలో రాజీ పడొద్దు అని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, మురళీ యాదవ్, ధర్మారెడ్డి, మున్సిపల్ విస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, నాయకులు రాం కుమార్, నరసింహ రెడ్డి, మాదాస్ నవీన్, సత్యనారాయణ రెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రావు, రాజీ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మని, సోమయాజులు, ప్రభాకర్, అల్క, జీవన్ రెడ్డి, బాల్ రెడ్డి, ప్రభాకర్, మరియు స్థానికులు, కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ సాగర్ ను సన్మానించిన బచ్చు రాము



**వనపర్తి జూన్ 26 (చైతన్య గళం):** పర్యావరణ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా వనపర్తి కి చేరిన సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణ సాగర్ ను బుధవారం బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు సాగర్ స్నేక్స్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణసాగర్ అలంపూర్ నుండి హైదరాబాదు వరకు పాదయాత్రను ఈనెల 22న చేపట్టారని బుధవారం వనపర్తి లోని ఎకో పార్కు కు చేరిన సందర్భంగా కృష్ణ సాగర్ ను ఘనంగా సన్మానం చేయడం జరిగిందని, కృష్ణ సాగర్ కు సంఘీభావం తెలుపుతూ ఎకో పార్కు నుండి భగీరథ చౌరస్తా వరకు పాదయాత్రలో పాల్గొని బిజెపి పార్టీ కార్యాలయ ఆవరణ లో రెండు మొక్కలు నాటినట్లు బచ్చు రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో గోనూరు యాదగిరి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి విజయ్ సాగర్, సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ తదితరులు

# పోచమ్మ తల్లి వార్షిక మహోత్సవం



**కుత్బుల్లాపూర్ జూన్ 26 (చైతన్య గళం):** అపురూప కాలనీ పోచమ్మ తల్లి ప్రప్రధమ వార్షికోత్సవం సందర్భంగా పోచమ్మ తల్లి వార్షిక మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సార్ నాయక్ నగర్ మాజీ అధ్యక్షుడు మరియు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ జాయింట్ సెక్రటరీ బొబ్బా ప్రసాద్ ఎస్ఆర్ నాయక్ నగర్ మాజీ అధ్యక్షులు వెంకట శేషయ్య చారి,గుబ్బల లక్ష్మీనారాయణని ఆలయకమిటీ ఘనంగా సత్కరించింది.

## ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ మంజూరు పై
# హర్షం వ్యక్తం చేసిన మండ్ల దేవన్న నాయుడు



**వనపర్తి జూన్ 26 (చైతన్య గళం):** వనపర్తి జిల్లాలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినందుకు మండ్ల దేవన్న నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభ్యర్థన మేరకు సీఎం సూచనతో గోపాల్‌పేట మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో సుమారు 70 ఎకరాల ప్రభుత్వ స్థలంలో హబ్ ఏర్పాటుకు మార్గం సుగమమైందని అన్నారు.

## ఆమనగల్లు ఎంపీడీఓ
# ఎంపీఓ లను కలిసిన విజయ్ రాథోడ్



**ఆమనగల్లు జూన్ 26 (చైతన్య గళం):** ఆమనగల్లు మండల ఎంపీడీఓ గా కుసుమ మాధురి బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ సెర్ప్ కార్యాలయంలో ప్రాజెక్ట్ మేనేజర్ గా పనిచేసిన కుసుమ మాధురికి ఆమనగల్లు ఎంపీడీఓ గా పోస్టింగ్ ఇచ్చారు.అదేవిధంగా అమనగల్లు నూతన ఎంపిఓ గా ఉమారాణి యాచారం మండలం నుంచి అమనగల్లు మండల ఎంపిఓ గా బదిలీపై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం అమనగల్లు ఎంపీడీఓ కార్యాలయంలో కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ .మర్యాదపూర్వకంగా ఎంపీడీఓ. ఎంపిఓ లను కలిసి శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందిర మాజీ వార్డు మెంబర్ శ్రీను నాయక్ ,గిరిజన నేతలు నరేష్ నాయక్,భాస్కర్ నాయక్,వినోద్ నాయక్,కార్యాలయ సిబ్బంది నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులకు కక్కుర్తి పడి ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను స్క్రాప్ కింద విక్రయించేందుకు యత్నం



**అచ్చంపేట జూన్ 26 (చైతన్య గళం):** మారుమూల గిరిజన ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించేందుకు ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు సకాలంలో అందజేయకుండా వాటిని నిలువ చేసి డబ్బులకు కక్కుర్తి పడి వాటిని స్క్రాప్ కింద విక్రయించేందుకు యత్నించిన సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారుల బాగోతాన్ని అచ్చంపేట మీడియా ప్రతినిధులు బయటపెట్టారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని ఓ చెత్త కాగితాలు విక్రయించే డంపింగ్ దుకాణంలో అచ్చంపేట అచ్చంపేట నియోజకవర్గం లోని గిరిజన సంక్షేమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన పాఠ్యపుస్తకాలను వారికి పంపిణీ చేయకుండా సంబంధిత అధికారులు వాటిని బహిరంగ మార్కెట్లో స్క్రాప్ కింద విక్రయించి డబ్బులు చేసుకునేందుకు కక్కుర్తి పడి విక్రయిస్తున్న వైనాన్ని మీడియా మిత్రులు బహిరంగపరిచారు. వాటిని బహిరంగ మార్కెట్లో విక్రయించడం ఏమిటని వారు సంబంధిత అచ్చంపేట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు ఆ పాఠ్యపుస్తకాలను ఆటోలో పోలీస్ స్టేషన్ కు తరలించారు. పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందకుండా చేసిన సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అచ్చంపేట నియోజకవర్గం లోని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## ఆయుష్మాన్ ఖురానాతో రొమాన్స్ చేయనున్న రష్మిక మందన్నా?



టాలీవుడ్‌లో ప్రస్తుతం స్టార్ హీరోయిన్ ఎవరంటే వెంటనే గుర్తొచ్చేది రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ నేషనల్ క్రష్ అల్లు అర్జున్ 'పుష్ప 2: ది రూల్' సినిమాతో పాటు 'రెయిన్ బో', 'ది గర్ల్ ఫ్రెండ్', 'చావా' వంటి సినిమాలతో దూసుకుపోతుంది. అయితే తాజాగా ఈ భామ మరో కొత్త ప్రాజెక్టుకు గ్రీన్?సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. తాజాగా ఆమె బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానాతో నటించేందుకు రెడీ అయినట్లు సమాచారం బాలీవుడ్ స్టార్ నిర్మాత దినేష్ విజన్ 'స్త్రీ', 'భేడియా', 'ముంజ్యా' లాంటి చిత్రాలతో మంచి విజయాలను అందుకున్నాడు. అయితే తాజాగా దినేష్ తాజాగా ఆయుష్మాన్ ఖురానాతో ఒక సినిమా చేయబోతున్నాడు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇప్పటికే ఆయుష్మాన్ ఖురానాతో చర్చలు జరుపగా ఆయుష్మాన్ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు ఆదిత్య సత్పోదర్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈ సినిమాకు 'వాంపైర్స్ ఆఫ్ విజయనగర్' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఇక ఈ సినిమా కోసమే కథానాయికగా రష్మిక మందన్నా తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## నిఖిల్ స్వయంభు టీం ఇప్పుడెక్కడుందో తెలుసా..?

కొత్తదనంతో కూడిన కంటెంట్‌తో సినిమాలు చేసే హీరోల్లో టాప్‌లో ఉంటాడు టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ ఈ యంగ్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా సినిమా స్వయంభు 20గా వస్తోన్న ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ సంయుక్తామీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన స్వయంభు ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. చాలా రోజుల తర్వాత షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం మారెడుమిల్లి ఫారెస్ట్ ఏరియాలో షూటింగ్ కొనసాగుతోంది. నిఖిల్‌తోపాటు ఇతర నటీనటులపై వచ్చే కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ కూడా ఈ షెడ్యూల్‌లో షూట్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. విజువల్‌గా అద్భుతమైన అనుభూతి కలిగించేలా మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ ఉండబోతుండగా.. రవి బస్రూర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై అంచనాలు మరింత పెంచేస్తున్నాయి. స్వయంభు చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా.. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు. స్వయంభు పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రానికి మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్.. కాగా కేజీఎఫ్ ఫేం రవి బస్రూర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నాడు. స్వయంభులో నిఖిల్ యుద్ధ వీరుడిగా ఇదివరకెన్నడూ కనిపించని సర్‌ప్రైజింగ్ లుక్‌లో మెరువబోతున్నాడు.

## జలకన్యలా జాన్వీ కపూర్.. ఇన్‌స్టాలో పారిస్ ఫోటోలు రిలీజ్

ను పోస్టు చేసింది. ప్యారిస్ హాట్ కౌటర్ వీక్‌లో భాగంగా జరిగిన ఫ్యాషన్ షోలో ఆమె పాల్గొన్నది. ఆ షోలో జరిగిన క్యాట్‌వాక్‌లో దేవర నటి స్పెషల్‌గా కనిపించింది. మిస్టర్ అండ్ మిస్సెస్ మహిలో నటించిన ఆ బాలీవుడ్ భామ.. మత్స్యకన్య లాంటి డ్రెస్సులో హొయలు పలికింది. ప్యారిస్ ఫ్యాషన్ షోకు వెళ్లిన ఆమె.. అక్కడ దిగిన రకరకాల ఫోటోలను తన ఇన్‌స్టాలో పోస్టు చేసింది. హొటల్ రూమ్ బాల్కనీలో కూర్చున్న ఫోటోను కూడా జాన్వీ పోస్టు చేసింది. బ్లాక్ డ్రెస్సులో జలకన్య తరహాలో ర్యాంప్‌పై నడస్తున్న ఫోటోను కూడా రిలీజ్ చేసిందామె. ఫ్యాషన్ షోకు రెఢీ అవుతున్న సమయంలో దిగిన డ్రెస్సింగ్, మేకప్ ఫోటోలను కూడా తన సోషల్ మీడియా పోస్టులో పెట్టిందామె. ఓ పసందమైన పారిస్ వంటకాన్ని తింటున్న ఫోటో కూడా ఆమె పోస్టులో ఉన్నది. ఆమె డిజైనర్ రాహుల్ మిశ్రాతో కూడా దిగిన ఫోటోను దఢక్ నటి తన ఇన్‌స్టాలో పెట్టింది. పువ్వుల గౌన్ వేసుకుని ఫ్రాన్స్ నగరంలో తిరుగుతూ.. అక్కడ చాక్లెట్ తింటున్న ఫోటోను కూడా జాన్వీ రిలీజ్ చేసింది.



## కల్కి 2898 ఏడీ సినిమాతో నివేదా థామస్ టీం సందడి



తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న కేరళకుట్టి నివేదా థామస్ లాంగ్ గ్యాప్ తర్వాత కొత్త సినిమా ప్రకటించిందని తెలిసిందే. ఈ భామ లీడ్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం 35-చిన్న కథ కాదు ఇప్పటికే రిలీజ్ చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. సినిమా తిరుపతి బ్యాక్‌డ్రాప్‌లో ఉండబోతున్నట్టు ఈ పోస్టర్‌తో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్ డెబ్యూ డైరెక్టర్ నందకిశోర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నుంచి ఆసక్తికర అప్‌డేట్ అందించింది నివేదా థామస్ టీం. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో గ్లోబల్ స్టార్ ప్రభాస్ నటిస్తోన్న కల్కి 2898 ఏడీ రేపు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. కల్కి సినిమాతోపాటే 35- చిన్న కథ కాదు టీజర్ కూడా ప్రీమియర్ కానుంది. ఇదో, మీరు జూస్తే చాలు, మాకదే పదేలు.. రేపు పీవీఆర్ సినిమాస్‌లో మాత్రమే.. అంటూ క్రేజీ వార్త షేర్ చేసి సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది నివేదా థామస్ టీం. ఈ చిత్రాన్ని సురేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రానా దగ్గుబాటి సమర్పిస్తుండగా.. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. ప్రియదర్శి, విశ్వదేవ్ ఇతర లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ ఆగస్టు 15న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

## నేడు కల్కి 2898 ఏడి విడుదల

### గతంలో ఏ సినిమాకు రానంత క్యూరియాసిటీ



ప్రభాస్, దర్శకుడు నాగ్ అశ్విన్ కాంబినేషన్ లో వస్తున్న 'కల్కి 2898 ఏడి' నేటి ఉదయం విడుదల కాబోతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోసినిమా ప్రియులు అందరూ ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా విడుదలకు ముందే అనేక సంచలనాలు నమోదు చేస్తోంది. బాహుబలి, ఆర్ఆర్ఆర్ లను మించి ఈ మూవీకి పబ్లిసిటీ వచ్చింది. ఈ సినిమాలో ప్రభాస్ తో పాటు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకోన్, దిశా పటాని లాంటి దిగ్గజ నటీనటులు వున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రచార చిత్రాలు ఆసక్తికరంగా ఉండటమే కాకుండా, సినిమాపై మరింత ఉత్కంఠని పెంచింది. ఈ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ సినిమా పురాణాల ఆధారంగా కల్పిత కథని తీశానని చెప్పారు. శ్రీకృష్ణ భగవానుని నిర్యాణంతో ద్వాపరయుగం తరువాత కలియుగం ప్రారంభం అవుతుంది. అమితాబ్ బచ్చన్ అశ్వద్ధామ పాత్రలో కనపడనున్నారు. ఇప్పటికే చాలామంది అశ్వద్ధామ గురించి తెలుసుకోవడానికి అంతర్జాలంలో వెతుకుతున్నారు. అడిగి తెలుసుకుంటున్నారు. కమల్ హాసన్ కలి పాత్రలో కనపడనున్నారని అంటున్నారు. ఇప్పుడు నడుస్తున్నది కలియుగం! కలి ప్రభావం గురించి భాగవతంలో వ్యాస మహర్షి చెపుతారు. పోతన గారు ఆ భాగవతాన్ని తెలుగులోకి అనువదించారు. కలి అంటే ఎవరు, అతని ప్రభావం ఎలా ఉంటుంది అనే ప్రశ్నలు ఇప్పుడున్న యువకులు తమ సందేహాల్ని అడిగి తెలుసుకుంటున్నారు.